# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 155 పేజీలు - 6 మంగళవారం 29 ఏప్రిల్ 2025

## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



●నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్ ●అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం ●ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ●నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

## బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కోలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ వివరాలు 2లో

## ఎన్‌డిఎ రాజ్యసభ అభ్యర్థిగా పాకా



☛ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 28:** ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. మందకృష్ణ పేరు ఖరారు అవుతుందన్న ఊహాగానాలకు తెరదించారు. ఎన్డీయే అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారా యణను అధిష్ఠానం ప్రకటించింది. ఆయన ప్రస్తుతం ఏపీ భాజపా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఉపఎన్నికకు ఎన్నికల సంఘం ఇటీ–వల నోటిఫికేషన్ విడుదల చేసింది. మం గళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామి నేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. భాజపా ఏపీ కోర్ కమిటీ– సమావేశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి యూరప్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావే శంలో పాల్గొన్నారు. పాకా వెంకట సత్యనా రాయణవైపు మొగ్గు చూపిన పార్టీ అధిష్ఠానం ..ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.


## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటాడుతాం: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. వరంగల్ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలకు చెప్పిన సందేశం ఇదేనని పేర్కొన్నారు. వివరాలు 2లో

## సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

☛హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ– జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు– ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని వివరాలు 2లో



## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

- తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి
- బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందర గోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. వివరాలు 2లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

☛ఎక్కడా కానరాని మహిళలు ☛కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్దం
☛టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్28:** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. వివరాలు 2లో



## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

☛ రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో వివరాలు 2లో

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

☛నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
☛దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
☛ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



**తొలి అక్షరం/శ్రీనగర్,ఏప్రిల్ 28:** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్ర మిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలి స్తోందని సమాచారం అందుతోంది. ఇక పహ ల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేష న్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటి లో తప్పించుకొన్నారు. ఒకసారి వివరాలు 2లో

## పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

●పార్టీ లైన్ దాటి మాట్లాడ వద్దని నేతలకు సూచన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవ ుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు వివరాలు 2లో

## మహిళ శక్తి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ కార్పొరేషన్‌లో గల మహిళ శక్తి కార్యాలయాన్ని రాష్ట్ర టియూ ఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చైర్మన్ అక్కడున్న మౌలిక వసతులను పరిశీలించి వాటిని మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా 150 మహిళా గ్రూపులకు పావలా వడ్డీ రుణాలను ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు ప్రశంసించారు.

## చెవుల లింగమ్మ మృత దేహానికి ఘన నివాళి

### - తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి (సాంబ), ఏప్రిల్28:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన చెవుల లింగమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు.ఈ నేపథ్యంలో, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం, లింగమ్మ కుమారుడు ఉమా రవీందర్ కు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... నాయకులు చెవుల లింగమ్మ మృతి గ్రామానికి తీరనిలోటు,వారు తమ జీవితంలో అనేక మంది సంక్షేమం కోసం పాటుపడ్డారు అని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. హనుమండ్ల నరేందర్ రెడ్డి, పెరటి యాకుబ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, గజ్జి దర్గయ్య, ధర్మారపు మహేందర్, బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, సింగారపు యాకన్న, గజ్జి నరసయ్య, బుచ్చిరెడ్డి, చిట్టి మల్లా, వెంకన్న, మహబూబ్ రెడ్డి, అంజయ్య, ధర్మారపు యాకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటాడుతాం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో అతి పెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుందని ప్రశంసించారు. వరంగల్ బిఆర్ఎస్ సభ అనేది రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమేనని, ఇకపై తానే ముందుండి పోరాడుతానని కెసిఆర్ ప్రకటించారని, భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పటికే తగిన సమయం ఇచ్చామని, ఇకపై ప్రతి అంశంలో ప్రభుత్వాన్ని వెంటాడుతామని కెటిఆర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆరాచకాలను మరింతగా ఎండగడతామన్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

(మొదటి పేజీ తరువాయి)

1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావ ుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు

- క్యాన్సర్,పాలియాటివ్ కేర్ ఇంటింటి సర్వేనీ పర్యవేక్షిం చిన ఈదురు అనిల్ కుమార్
- జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్28:** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి నుండి కదలలేని రోగులకు ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు అందిస్తున్నారని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ తెలిపారు.సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే క్యాన్సర్,పాలియాటివ్ కేర్ నిర్వహిస్తున్న సుందరయ్య నగర్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ లో పర్యటించి పర్యవేక్షించారు. అనంతరం క్యాన్సర్ రావడానికి ప్రధానమైన కారణాలు శారీరక శ్రమ లేకపోవడం,అధిక బరువు ఉండడం,రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం,ఉప్పు అధికంగా వాడే పదార్థాలు తీసుకోవడం,పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం,పొగాకు వాడడం,మద్యం సేవించడం,రేడియేషన్కు గురికావడం, పర్యావరణ కాలుష్య కాలుష్యం కూడా దారితీస్తుందని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు అజీర్ణము,గుండెలో మంట,రాత్రిళ్ళు ఎక్కువ చెమట పట్టడం,గొంతు ముక్కు నుండి రక్తం కారడం,దగ్గు మానకుండా రావడం,ఊపిరి ఆడక పోవడం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది ఉండడం,మూత్రంలో మలవిసర్జనలో రక్తం పడడం,నోటి లోపల తెలుపు, ఎరుపు బొబ్బలు రావడం,శరీరంలో కనితలు ఏర్పడడం,రొమ్ము చనుమొనల్లో,చర్మంలో మార్పులు రావడం మొదలగునవి ఉంటాయని వివరించడం జరిగింది.క్యాన్సర్ సాధారణంగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,ఊపిరితిత్తులు క్యాన్సర్ మొదలగునవి వస్తాయని తెలిపారు.ప్రజలు పై లక్షణాలు ఏమైనా ఉంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు.ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్,నీళ్ల విరేచనాలు,బంక విరోచనాలు,చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని,ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టిలని కోరారు. సిఓ వైకుంఠం,ఆశా కార్యకర్తలు నిర్మలా,విజయలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

(మొదటి పేజీ తరువాయి)

చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంచింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్-తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్‌కుటుంబం సంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది.భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ – బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటి కప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తు న్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానిం చారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

## పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

అధిష్టానం స్పష్టంగా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు- ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు- చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టు-బడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్దతో కట్టు-బడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నూతన జిల్లా కమిటీలు వెయ్యాలి

**● బోధించు సమీకరించు పోరాడు ● తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు... జై భీములు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** 2023 –24 సంవత్సరంలో ఎంపికైనా అధ్యక్ష, కార్యదర్శులు మినహా మిగతా జిల్లాలలో జిల్లా కమిటీలను తక్షణమే మార్చుకోవాల్సిన టువంటి అవసరము ఉన్నది. కావున ప్రస్తుతం కొనసాగుతున్న అధ్యక్ష, కార్యదర్శులు గ్రామ శాఖలు మొదలుకొని మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆవశ్యకతను చాటుకోవాల్సిన అవసరం ఉన్నది. అందుకే సంఘ నాయకులు 2025 మే 31వ తేదీ లోపు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పైన తెలిపిన సంవత్సరపు కమిటీ తప్ప మిగతా కమిటీలన్నీ నూతన కమిటీలుగా వేసుకొని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి మన సంఘం యొక్క ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వంకు తెలియ జేయాల్సిన సమయం ఆసన్నమైంది. కావున మన మందరం కలుసుకొని మనము కార్యరూపాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. కావున మిత్రులారా ములుగు మండల కమిటీని రాష్ట్ర కమిటీ రద్దు చేయడం జరిగినది. కావున పాత కమిటీలో రాష్ట్ర కమిటీలో బాధ్యత వహిస్తున్నటువంటి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు నక్క బిక్షపతి, కాంతారావు ములుగు జిల్లాలో తక్షణమే జిల్లా కమిటీని వేయాల్సిందిగా పిలుపునివ్వడం జరుగుతున్నది. ములుగు జిల్లాలో గ్రామ, మండలాల కమిటీలతో పాటు జిల్లా కమిటీని వేయాల్సిందిగా కోరనైనది జిల్లా కమిటీ వేసే ముందు రాష్ట్ర కమిటీకి పది రోజులు ముందు సమాచారాన్ని అందించాల్సిందిగా సూచిస్తున్నాము. కమిటీ ఏర్పాటుకు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తప్పకుండా విధిగా ఆ సమావేశానికి హాజరవుతామని తెలియ పరుస్తున్నాము. 1.చిప్పలపల్లి అవిలయ్య, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం. 2.బి.నాగరాజు, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, హైదరాబాద్. డాక్టర్ జె.బి.రాజు, ఐఐఎస్, ఫౌండర్ మరియు ఛీఫ్ అడ్వైసర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం.

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల, మావోయిస్టుల హత్యలను, వారిపై దాడులను వ్యతిరేకించండి

**● మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి: సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** ఆదివాసీ జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా నాయకుడు హాలవతు లింగ్యా అధ్యక్షతన జరగగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య ప్రసంగిస్తూ బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై తీవ్రనిబంధాన్ని అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారు. ఒకపక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా అడవులను కాలు చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ,అమిత్ షా ఆశిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ,వారు హెచ్చరించారు తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ దేవేందర్, సూర్యం, బట్టు చైతన్య బోనగిరి మధు ఎస్కే బాబన్న, చారీ హరీష్, ఊకే పద్మ , తుడుం వీరభద్రం, సామ పాపయ్య, తెల్లబోయిన లక్ష్మయ్య, రామచంద్రుల మురళి, ఏపూరి వీరభద్రం, నాగేశ్వరరావు ఐలయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


## మే డేనీ జయప్రదం చేయండి

**● సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** సోమవారం పత్తి హమాలీ సమావేశం బానోత్ సేవ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ 1886 వ సంవత్సరంలో చికాగో నగరంలో కార్మికులు 16 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించాలని లక్షలాదిమంది కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో పెట్టుబడుదారులు శ్రమ దోపిడీ వర్గాలు కలిసి కార్మికుల ఆందోళన జీర్ణించుకోలేక వారిపై తుపాకి గుల్ల వర్షాన్ని కురిపించి లక్షలాదిమంది కార్మికులను నేల రాశారు. నేలరాలిన కార్మికుల రక్తంతో తడిచిన చుక్కను ఎర్ర జెండాగా మనిషి ఆ జెండా నీడలో పోరాటాన్ని ఉధృతం చేసి 16 గంటల పని దినం నుంచి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారు. ఆ ఉద్యమంలో అమరులైన కార్మికులను స్మరించుకుంటూ వారి స్పూర్తిగా తీసుకొని ప్రతి సంవత్సరం మే డేని సుమారు 80 దేశాలలో అధికారికంగా జరుపుకుంటారని అలాగే మే ఒకటి మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే వేలాదిమంది తోటి ర్యాలీ బహిరంగ సభా కార్యక్రమానికి కార్మికులందరూ పట్టణ నలుమూలల నుంచి హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, బాలు, విజయ్, రాము, వెంకన్న, హేమ, రవి, లక్ష్మణ్, లాలు, రాజు, విరస్వామి, మోహన్, బాబు, కొమరయ్య, సారయ్య, హరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలో ఎ.ఎన్.ఎం. గా వైద్య సేవలు అందించిన కె. జ్యోతిని డిప్యుటేషన్ పై వేరే గ్రామానికి పంపివ్వడం జరిగిందని, అట్టి ఎ.ఎన్.ఎం.ను తమ గ్రామంలోనే కొనసాగేలా చూడాలని కోరారు. మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు కలిగిన లబ్ధి దారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయబడుతున్న సన్నబియ్యం సరైన తూకంతో అందించాలని కోరారు. మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన దాసరి విజయ తన పేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో ఉన్నదని అట్టి జాబితా నుండి తన పేరును తొలగించుటకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని అదే విధంగా తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ( 37 ),మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్( 6),డి.ఆర్.డి.ఓ( 6 ),హౌసింగ్ డిపార్ట్మెంట్( 8 ) ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (78) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి లో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, బి.సి, ఎస్.సి డెవలప్మెంట్ అధికారులు నరసింహా స్వామి, శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, హౌసింగ్ అధికారి రాజయ్యఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని, అసమర్థత, డిగ్రీ.బీ.కాం. వరంగల్ ఇన్చార్జి డీఈవోని వెంటనే తొలగించాలి

**● మాలోతు వెంకట్ నాయక్ లంబాడ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎల్ ఎస్ ఎఫ్)వరంగల్ జిల్లా అధ్యక్షులు**




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన లంబాడా స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ లో డిగ్రీ డీఈవో ని తొలగించాలని, అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ విధంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ వరంగల్ డీఈవో గా బాధ్యతలు నిర్వహించాలంటే కనీస అర్హత బిఈడి ఉండాలి. కానీ ప్రస్తుతం డి ఈ ఓ గా విధులు నిర్వహిస్తున్న జ్ఞానేశ్వర్ కి డిగ్రీ బీకాం మాత్రమే ఉంది. ఇది ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకం. బిఎడ్, పీజీలు బీహెచ్డీ లు చేసిన ఉపాధ్యాయులకు ఒక డిగ్రీ క్యాండిడేట్ అడ్మినిస్ట్రేషన్ చేయడం సిగ్గుచేటు అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మరియు జిల్లా మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ మేడం నీ వెంటనే చొరవ తీసుకొని డిగ్రీ డీఈఓ జ్ఞానేశ్వర్ ని బాధ్యత నుండి తొలగించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, ప్రసాద్ నాయక్, వంశీ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల్లో సిపిఐకి భాగస్వామ్యం కల్పించాలి

**● మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను కలిసిన సిపిఐ నియోజకవర్గ నేతలు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి పలు అంశాలను ఎమ్మెల్యే మురళి నాయక్ తో మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల్లో సిపిఐ కి స్థానం కల్పించాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టుల్లో సిపిఐ కి భాగస్వామ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేసి ఘన విజయాలు సాధించామని భవిష్యత్తులో ఒకరికొకరు సమన్వయంతో ముందుకు పోదామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో సిపిఐ నేతలను కార్యకర్తలను భాగస్వామ్యం చేసుకొని ముందుకు పోవాలని రానున్న సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కలిసి ముందుకు పోదామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన గెలుపుకు సిపిఐ శ్రేణులు కష్టపడి భారీ విజయం చేకూర్చారని తెలిపారు రానున్న కాలంలో సిపిఐ ని కలుపుకొని సంక్షేమ పథకాల్లో అన్ని విధాలుగా కలిసికట్టుగా ముందుకు పోదామని తెలిపారు. అదేవిధంగా ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ని కూడా కలిసి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నేతలు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చొప్పరి శేఖర్, భైస స్వామి, లింగ్య నాయక్, వెలుగు శ్రావణ్, తూటి వెంకట్ రెడ్డి, చిర్ర సత్యనారాయణ, ఎండి ఫాతిమా, కమటం ఉపేందర్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, మంద శంకర్, మండ శీను, మంద శంకర్ పూజారి రవి, నల్లమాస వీరస్వామి, కాసు సాయి, చరణ్, ఇమామ్, సారయ్య, సాయిలు, విజేందర్,దేవేందర్, సురేష్, కోటయ్య, వెంకన్న పాల్గొన్నారు.



## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో వచ్చే నెల 10, 11 తేదీలలో ఏలూరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల గోడపత్రికను సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు సొంత రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మృతుని కుటుంబానికి పరామర్శించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మృతదేనికి పూల మాల నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించిన, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డినెక్కొండ పట్టణ వాస్తవ్యులు నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ వాటర్ మెన్ కందిక యాకయ్య (నల్లాల యాకయ్య) అనారోగ్యం తో మరణించ గా వారి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన,టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ టెలికమ్ మెంబెర్ కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ ఈదునూరి దిలీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు మోతె విక్కీ, కొంగర దినేష్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## పెహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను ఉరి తీయాలి

**- బిఆర్ఎస్ నాయకులు, ఆర్ఎస్కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 28:** కాశ్మీర్ లోని పెహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని ఉరి తీయాలనీ డిమాండ్ చేసారు. జమ్మూ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్లో శాంతియుత వాతావర ణాన్ని నెలకొల్పాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.





## పెహల్గాం మృతులకు సంఘీభావంగా మదనపల్లి గ్రామంలో క్యాండిల్ ర్యాలీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో ఆదివారం రోజున కాశ్మీర్ పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మరణించిన పౌరులకి శాంతి చేకూరాలని బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరుకుంటూ దేశంలోని జమ్మూ కాశ్మీర్లో ఉగ్రముకల దాడిలో వారందరూ వీరమరణం పొందినందున మందనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం భారీ ఎత్తున సంఘీభావంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారతదేశం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ను లేకుంటా చేయగల శక్తి మనకున్నది అట్టి తుచ్ఛ పాకిస్తాన్ ఆ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుంది వారు చేసే ఉగ్రదాడులను ప్రపంచం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కాబట్టి ఈ ఉగ్ర దాడులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ను మట్టి కల్పించాలని ప్రపంచ దేశాలు ఏకం అవ్వాలని కోరుకుంటూ తగు బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం తరపున గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా ఘన నివాళులు అర్పించారు.

## పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి రాజస్వ మండల అధికారి(ఆర్డీఓ), సోమవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసి పిఎసిఎస్ సెంటర్లో మంచినీరు, కరెంట్, లైటింగ్ సమస్యలు లేకుండా చూడాలని మరియు రోజుకు కనీసం 3 లారీలు ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు పంపాలి అని, రైతులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి అని సెంటర్ ఇంచార్జ్లకు అధికారులకు ఆదేశించినారు.

## సుడుగు రంగారెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సోమవారం రోజున సుడుగు రంగారెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.వీరివెంటా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు ఘన నివాళులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన అమరవీరుల స్మరణార్థం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాప్ ఆవరణలోతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో కోవత్తులతో ర్యాలీ నిర్వహించి,నివాళులు అర్పించడం జరిగింది. దేశ హితం కోసం ఉగ్రవాదాన్ని తరిమేదాం అని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, మొగుదాలా రమేష్ గౌడ్, పాక చిరంజీవి, బొడిగె బాలకృష్ణ, సంధగల్ల సతీష్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



## కార్మికుల పండుగ మే డేను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోనీ సివిల్ సప్లై గోదాముల ఆవరణలో హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణఅధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేసి వేలాదిమంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలుతో సాధించుకున్నదే మేడే పండుగ అని నేటి కేంద్ర ప్రభుత్వం ఆరోజు కార్మిక వర్గం చేసిన ప్రాణ త్యాగాలు పోరాటాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడి దారులకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను అమలు చేయకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేస్తున్నాయని నేటికీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో ఏర్పడిన మేడేను కార్మిక వర్గం కుల మత ప్రాంతాలకు అతీతంగా పండుగలాగా జరుపుకోవాలని వారోత్సవాలు నిర్వహించాలని వారు అన్నారు. సత్తయ్య, రామకృష్ణారెడ్డి, ఎల్లయ్య, నరసయ్య, వెంకటేశం, కోటేష్ ,లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో వాటర్ ఫర్ బర్డ్స్ కార్యక్రమం

- జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో...




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ ఏరియాలో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆలేరు ఆధ్వర్యంలో వాటర్ ఫర్ బర్డ్స్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు ప్రభుత్వ ఆస్పటల్ సామాజిక ఆరోగ్య కేంద్రం



సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో మనుషుల దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఉన్నాయి కానీ చిన్న ప్రాణులైన పక్షుల దాహార్తిని తీర్చే వారు లేక అవి విలవిల్లాడుతున్నాయని వాటి దప్పిక ఆకలి తీర్చడానికి జనని స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ ఎండాకాలంలో పక్షుల కోసం గుప్పెడు గింజలు గ్లాస్ వాటర్ నినాదంతో జనని స్వచ్ఛంద సంస్థ వారు వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ప్రజలందరూ కూడా వారి బాల్కనీలో పక్షులకు వాటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతిని కాపాడుకుందాం పక్షులను రక్షించుకుందామని తెలిపారు. అలాగే సంస్థ ఫౌండర్ మరియు చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో పక్షులకు ఆహారం గింజలను నీరును అందించడానికి వాటికి అనుగుణంగా 30 డబ్బాలను తయారు చేశామని అన్నారు. ఆలేరు పట్టణ పరిసరాలలో ప్రభుత్వ ఆస్పిటల్ నందు, బస్ స్టేషన్ నందు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియాలో, అలాగే రైల్వే స్టేషన్ ఏరియాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పేరపు ఆనంద్, కుంతవత్ కమలాకర్, జూకంటి సిద్ధులు, జూకంటి కృష్ణ, జూకంటి సంపత్, మహిళా కన్వీనర్ మైదం బాను, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, పడగంటి చందు, బల్ల హరీష్, మైదం రాజేష్ ,ఉల్లోజు సురేష్, గుండె గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- 139వ మేడేను జయప్రదం చేయండి
- హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.139వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం హమాలీల ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 139వ మే డే లో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు సురేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సురేష్ లింగన్న రామ్మూర్తి ఉప్పలయ్య వెంకన్న బి టి సి రవి వెంకటేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆనారోగ్యంతో మృతిచెందిన మందుల నరసింగరావు, చాట్ల కిష్టయ్య కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

- కేహెచ్ఆర్ ఫౌండేషన్ నుంచి మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామానికి చెందిన మందుల నరసింగరావు మరియు చాట్ల కిష్టయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి మృతుల కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒకొక్క కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో గ్రామ తాజామాజీ సర్పంచ్ జామ యాదయ్య,తాజామాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన సందేశంతో బిఆర్ఎస్ పార్టీ క్యాడర్లో ఉత్సాహం నిండింది

- బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ అధ్యక్షతన బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రజతోత్సవ సభకు యాదాద్రి జిల్లా భువనగిరి మండలం నుండి దాదాపు 5 వేల మంది సభకు హాజరైనట్టు వారు తెలిపారు. సభను విజయవంతం చెయ్యడం కోసం నెల రోజుల నుండి కార్యాచరణ మొదలుపెట్టి శ్రమించిన పార్టీ నాయకులకు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులకు మరియు కార్యకర్తలకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నిన్న జరిగిన రజతోత్సవ సభలో మాజీ సీఎం కెసిఆర్ ఇచ్చిన్న సందేశంతో పార్టీ క్యాడర్లో ఉత్సహం నిండిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలంతా కష్టపడి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మి నారాయణ, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు ముల్లే నాగేందర్ బాబు, బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీకాంత్ యాదవ్, సిలివేరు మధు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీ రిజిస్టర్ చేయించుకోవాలని

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ డైరెక్టర్లు డాక్టర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం గా ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీ రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు, రేడియాలజిస్టులు గైనకాలజిస్టు, మేనేజ్మెంట్ డైరెక్టర్లు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న వైద్యాధికారులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి యాక్ట్, యం టి పి ఆక్ట్, సరోగసి ఆక్ట్ ఆయుష్మాన్ భారత్ లపై నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని, చట్టానికి లోబడి అందరూ పనిచేయాల్సి ఉంటుందని ఈ యొక్క చట్టాలను అతిక్రమించినట్లయితే అపరాధ రుసుములు లేదా క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం గా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వచ్చే నెలలో వైద్య ఆరోగ్య శాఖ నుండి టీములను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ప్రైవేటు మెడికల్ ఫెసిలిటీని ఇన్స్పెక్షన్ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ఎంపీపీ యాక్టిలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్ రాములు మహబూబాబాద్ జిల్లా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ నాయక్, తొర్రూరు సీనియర్ డివిజన్ సీనియర్ వైద్యులు, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ విజయ్ డాక్టర్ శ్రవణ్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు గీత శారద, ఆశా నూడల్ ఆఫీసర్ సక్కుబాయి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్హెచ్ఎండి పిఓ నీలోహన సౌమిత్ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు



# అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో తాహశీల్దార్‌కి వినతి

● తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య ● తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్..



**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 28:** స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారికి ఆనుకొని శివాలయం వైపు వెళ్లే దారిలో గ్రామ పంచాయతీ నుండి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతి తీసుకొని ఏప్రిల్ మూడవ తేదీన గ్రామ ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్ రాం, ఎస్సై పి.రాజు,మండల అధికారుల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, విగ్రహ ఏర్పాటుకు పనులు నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది వ్యక్తులు అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయకూడదని చేస్తున్న ఆరోపనలపై తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకారులకు, విసునూరు దొరల ఆరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ రైతాంగ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని అడ్డుకోవడం దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు. అనంతరం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునటకు సహకరించవలసిందిగా మండల తహశీల్దార్ సునీల్ రెడ్డికి అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న యాదవ్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ బొల్లు వీరన్న యాదవ్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాల మహానాడు నాయకులు ఎడ్ల శ్రీనివాస్,కమిటీ సభ్యులు బెల్లి సంపత్ యాదవ్, మంగి సంపత్ యాదవ్, సందు ఐలయ్య యాదవ్, కొండ సాయి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## మామిడి, అరటి, బొప్పాయి, సపోటా, పనస తదితర కాయలను కార్బైడ్ రహితంగా మాగించుట

● కార్బైడ్‌తో అనారోగ్యం - ఇథలిన్ (ఎన్ రైప్)తో ఆరోగ్యం: ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి... జీనుగు మరియన్న.



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** మహబూబాబాద్ జిల్లాలో 75,609 ఎకరాలలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నవని వీటిలో పండ్ల తోటలు మామిడి, అరటి, బొప్పాయి, సపోటా, పనస, నిమ్మ, బొప్పాయి, జామ తదితర పండ్లు సాగులో ఉన్నవని ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు.సాదారణంగా పండ్లు చెట్టుమీద తయారైన తరువాత కోత కోస్తారు. మాగించే విధానం బట్టి పండ్లు రెండు రకాలు. మాగబెట్టుట అవసరం లేని పండ్లు (పక్వ దశ పూర్తి అయిన తరువాత అనగా చెట్టుమీద తయారైనవి కోస్తారు) మాగబెట్టుటకు అవసరం ఉన్న పండ్లు (పక్వ దశకు ముందు కోత కోసేవి)యాపిల్, ద్రాక్ష, కమల, నారింజ, బత్తాయి, నిమ్మ, జామ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, చెర్రీ, రేగు, ఉసిరి, యాపిల్ బేర్, నేరేడు, అనాస, అవకాడో మొదలైనవని,మామిడి, సపోటా, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస మొదలైనవి. **మాగబెట్టే పద్దతులు :**వరిగడ్డి, ఎండు ఆకులు, గాలి చొరబడని గదులలో ఉంచి మాగ బెడతారు. వెల్డింగ్ లో ఉపయోగించే కాల్షియం కార్బైడ్ ద్వారా విరివిగా పండ్లను మాగబెడుతు న్నారు. దీనివలన చాలా చెడు జరుగుతుంది. **కాల్షియం కార్బైడ్ వాడితే కలిగే నష్టాలు :**కాయలు పక్వానికి రాక ముందే చెట్ల నుంచి కోసి కాల్షియం కార్బైడ్ తో కృత్రిమంగా మాగబెడుతుంటారు. దీనివల్ల పండ్లు లేత పసుపు రంగుతో పైపైన పక్వానికి వచ్చినట్లు కనిపించినప్పటికీ వాటిలో తీపిదనం ఉండదు, నాణ్యత లోపిస్తుంది, పుల్లగా ఉంటాయి, అనారోగ్యకరం.కాల్షియం కార్బైడ్ నీటితో సంయోగం చెందినప్పుడు వెలువడే వాయువు లో ఫాస్ఫిన్ మరియు ఆర్సిన్ (ఎసిటలిన్) అనే పదార్థాలు ఉండుట వలన ఆ మాగించిన పండ్లను తిన్న వారికి నరాల బలహీనత వచ్చే అవకాశం ఉందని, అలాగే తలనొప్పి, జ్ఞాపకశక్తి కోల్పోవటం జరుగుతుందని, దీర్ఘకాలిక మత్తు, తద్వారా క్యాన్సర్ ను కలుగ జేస్తాయన్నారు.ఈ కాల్షియం కార్బైడ్ ను సాధారణంగా పరిశ్రమలలో లూబ్రికేంట్స్ గా సుమారు 2000°C ఉష్ణోగ్రత కోసం వాడతారన్నారు. **కార్బైడ్ ద్వారా మాగబెట్టడం మరియు ఇథిలీన్ ద్వారా మాగబెట్టడం మధ్య వ్యత్యాసాలు:**కార్బైడ్ తో మాగబెట్టినప్పుడు ఇథిలీన్ తో మాగబెట్టినప్పుడు చట్టప్రకారం షేదించబడినది మరియు శిక్షార్హ్వంఆమోదయోగ్యమైనది.ఆరోగ్యం అపాయకరము, క్యాన్సర్ కారకము అన్నిఅవయములను దెబ్బతీస్తుందని సురక్షితము.రుచిపుల్లగా ఉండి తక్కువ రుచి కలిగిస్తుందని తియ్యగా ఉండి మంచి రుచి కలిగిస్తుందన్నారు.నిలువ కాలం తక్కువ కాలం నిల్వ ఉంటుంది 2-3 రోజులలోనే పండు తొక్కపై మచ్చలు కన్పిస్తాయి.ఎక్కువ కాలం నిల్వ ఉంటుందన్నారు.బరువు నష్టం10-13 % కంటే ఎక్కువ బరువు కోల్పోతుంది.బరువు నష్టం 7-10 % కంటే తక్కువగిరాకి రోజురోజుకి తగ్గుతుంది. రోజు రోజుకి పెరుగుతుంది. మాగబెట్టడానికి ఖర్చుఎక్కువ తక్కువ రవాణా నష్టం ఎక్కువ తక్కువ రైతులు అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి కొరకు మేలైన యాజమాన్య పద్దతులైన మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటల సాగు, పంట మార్పిడి, నూతన రకాల సాగు, అధిక సాంద్రత గల మొక్కలు నాటుట, కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, ఎత్తుమడులు, బిందు సేద్య పద్ధతులు, ఫర్టిగేషన్, వేప నూనె వాడకం, సేంద్రీయ పద్దతులు, పండ్ల కోత, సార్టింగ్, గ్రేడింగ్, ప్లాస్టిక్ బుట్టల వాడకం మొదలైనవి పాటించాలి. వాటితో పాటు కార్బైడ్ రహితంగా మాగించిన పండ్లు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. అంతేకాకుండా రుచికరంగా కూడా ఉంటాయి. కనుక సమీపంలో ఉన్న రైపనింగ్ చాంబర్స్ లో కార్బైడ్ రహితంగా ఇథలిన్ తో మాగించాలి లేదా ఎన్ రైప్ తో కూడా ఉపయోగించి పండ్లను మాగించుకోవాలన్నారు.కనుక సమస్త పండ్ల తోటల రైతులు, పండ్ల వ్యాపారస్తులు నిషేదం ఉన్న కాల్షియం కార్బైడ్ వాడకుండా ఇథలిన్ (ఎన్ రైప్)ను ఉపయోగించి పండ్లను మాగబెట్టాలి, అందరి ఆరోగ్యం కోసం పాటుపడాలన్నారు.

# విజయవంతమైన బి.ఆర్.ఎస్ 25వ రజతోత్సవ సభ

● సంబరాలు జరుపుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు



**తొలి అక్షరం/కాజీపేట్ ఏప్రిల్ 29:** బి.ఆర్.ఎస్ 25వ రజతోత్సవ సభ విజయవంతం అయినందుకు కాజీపేట్ చౌరస్తాలో 47 డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 47 వ డివిజన్ కార్పొరేటర్ సుంకు నర్సింగరావు బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ 25వ రాజతోత్సవ సభ సక్సెస్ చేసిన అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ తరఫున కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ కెసిఆర్ ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచమే అబ్బురపరిచే విధంగా సభలు పెట్టడంలో దీటైన నాయకుడు కెసిఆర్. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మీటింగ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులరా ఇప్పుడైనా కేసీఆర్ కోసం తెలుసుకోండి కెసిఆర్ అంటేనే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం తెలంగాణ స్త్రీమూర్తులు అంటే కేసీఆర్ కు ఒక తల్లి ఒక చెల్లి తోబుట్టు లాగా చూసుకునే కేసీఆర్ కోసం ఒక్క స్త్రీ రాలేదని అంటారా రజతోత్సవ సభ విజయవంతం అయినందుకు కళ్ళు మండేలా కాకుండా తెలంగాణ ప్రజలు గొంతు నిండేలా మాట్లాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, సిరిమల్లె దశరథం, నయీమ్ జుబేర్, కొండ్ర శంకర్, తండమల్ల వేణు, మండల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 28:** మంగళవారం రోజు దంతాలపల్లి మండల కేంద్రంలో సాయి బాలాజీ గార్డెన్ లో ఉదయం 11:00 గంటల సమయంలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ, గృహశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్,ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్, తదితర రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొనున్నారని దంతాలపల్లి మండల అధ్యక్షుడు AMC-తొర్రూరు వైస్ చైర్మన్ భట్టునాయక్ తెలిపారు.ఇట్టి సభకు రైతులు, కార్యకర్తలు, నాయకులు బారిసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గురుపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కొమ్మినేని సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి సాధు లింగారెడ్డి, జిల్లా యూత్ ఉప అధ్యక్షుడు ఆవుల సురేష్ యాదవ్, నియోజకవర్గ యూత్ ప్రధానకార్యదర్శి హరికృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు తండా రాములు, మండల సీనియర్ నాయకులు పోన్నోటి బాలాజీ, కసిరెడ్డి నవీన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ నెమ్మది యకన్న, మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్, వెలిశాల శంకర్, వివిధ గ్రామాల అధ్యక్షులు లింగమూర్తి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం శేఖర్, ధైధ వెంకన్న, మోహన్ మరియు బెల్లి సంపత్, వీరన్న, సాయి,సంపత్ పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** మానవతో రక్షతి రక్షితాః అనే గురు విశ్వస్ఫూర్తి నినాదంతో వారి భక్తులు పలు రకాల సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు మనిషిగా పుట్టినందుకు మానవత్వంతో బ్రతకాలని, మానవతా సమాజం ఏర్పడాలనే గురు విశ్వస్ఫూర్తి ధ్యేయం వారి 85వ జన్మదినం సందర్భంగా స్ఫూర్తి కుటుంబం - తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ జోన్ లోని మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ డీస్పీ ఎన్ తిరుపతి రావు ఇన్స్పెక్టర్స్ దేవేందర్, రవి కుమార్ లు పాల్గొని ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మనిషిగా మానవత్వాన్ని చాటే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తి కలిగిస్తాయని కొనియాడారు. ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి 85వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేస్తూ వాలంటీర్లను అభినందించారు జోనల్ ఇన్చార్జి కొంపల్లి వెంకటేష్ మాట్లాడుతూ నిరుపేదలకు అభాగ్యులకు ఆకలి తీర్చడంలో ఎంతో సంతృప్తి ఆనందం కలిగాయని గురు విశ్వస్ఫూర్తి భక్తులు తెలియజేసారు. సుమారు 20 మంది వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. దాదాపు మూడు వందల యాభై మంది ఆకలిని తీర్చడం జరిగిందిఈ కార్యక్రమంలో జోన్ సభ్యులు జి శ్యామ్ సుందర్ , ఏం నవీన్, కే ప్రవీణ్, కృష్ణ, డి అనంతరావు, ఏం రాంబాబు, నాగమణి, బి వెంకన్న, డి క్రాంతి, జె సింధు, శ్రీనుహిమ, బిందు హృదయ్, కార్తికేయ, భాను పాల్గొన్నారు.

# అసిఫ్ నగర్ కాలువను పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సోమవారం రోజున మండలంలోని పల్లివాడ అసిఫ్ నగర్ కాలువ నుండి సూరారం, తుర్కపల్లి, శాలిగౌరారం చెరువు వరకు ప్రవహిస్తున్న కాల్వను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, అడ్వకేట్ యుగంధర్, నూక కిరణ్ కుమార్ యాదవ్, పరిసర ప్రాంతాల రైతులతో కలిసి పరిశీలించారు. కాల్వ నీటిలో ఉన్న గుర్రపు డెక్క ఆకు తొలగిస్తూ గేట్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణను ఆకస్మికం తనిఖీ

- గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** మహబూబాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పరిధి లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ పై గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశీరాం ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ఆశ్రమ మరియు ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 360 మంది ఉపాధ్యాయులకు మరియు 109 సి ఆర్ టి లకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర పై జూమ్/వెబెక్స్ ఆన్లైన్ నిర్వహించారు.సోమవారం గణిత శాస్త్రం ఉపాధ్యాయులు జి. భద్రు శిక్షణను గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్ గణిత శాస్రం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభను చాటిన గ్రామీణ ప్రగతి స్కాలర్స్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 28:** ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారు గ్రామీణ ప్రగతి స్కాలర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా గత సంవత్సరంలో 21 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికీ ఇంటర్ మొదటి సంవత్సరం నుండి ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి అయేవరకు ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయల వరకు ఆరు సంవత్సరాలు స్కాలర్షిప్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. అందులో 16 మంది విద్యార్థులు ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాసారు, మిగతా విద్యార్థులు పాలిటెక్నిక్ మరియు ఐఐఐటి కోర్సులు చేస్తున్నారు. ఈ వారంలో వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నూటికి నూరు శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఎక్కువ మంది విద్యార్థులు 90% పైన మార్కులు తెచ్చుకోవడం జరిగింది. ఇందులో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర టాపర్స్‌గా నిలిచి ప్రతిభను చాటుకున్నారు. కమ్మరి మణి దీపక్ 468/470 మరియు మనుసాని శణ్ముఖ ప్రియా 466/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులం దరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలోను రికార్డు సాధించినందుకు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది విద్యార్థులకి, తల్లిదండ్రులకి మరియు ఉపాధ్యాయులకి అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేసారు.



# నక్సలైట్లను నిర్మూలిస్తామనడమంటే దేశ ప్రజలకు ద్రోహం చేయడమే

**● కోట్లాది రూపాయల విలువైన అటవీ సంపదపై ప్రజలకు తప్ప దోపిడీ వర్గాలైన భారత పాలకులకు, కార్పోరేట్లకు ఎంతమాత్రం ఆధిపత్యం ఉండకూడదు ● సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ స్పష్టీకరణ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** దేశ సంపదలో భాగంగా ఉన్న కోట్లాది రూపాయల విలువైన అటవీ ఖనిజ సంపదను బడా కార్పోరేట్ సంస్థలకు దోచిపెట్టడం కోసమే బీ జే పీ మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్(అంతిమ యుద్ధం) పేరుతో ఆదివాసీ లను,మావోయిస్టులను పట్టుకొని క్రూరంగా కాల్చి చంపుతున్నదని, నక్సలైట్లను చంపడమంటే ఈ దేశ ప్రజలకు ద్రోహం చేయడమేనని, ఆయుధాలు పట్టుకొని ఎలాంటి చర్యలకు పాల్పడకపోయినప్పటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దేశంలో ఆదివాసీలు,నక్సలైట్లు ఉండకూడదని ఉంటే తమ దోపిడీకి అడ్డుకట్టగా ఉంటారని భావించిన బీ జే పీ మోడీ ప్రభుత్వం దేశ సంపదను లూటీ చేస్తూ,రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక ప్రజల హక్కులను,నామ మాత్రంగా నైనా ఉన్న స్వేచ్ఛను హరించి వేయడానికి అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతుందని, మోడీ దేశ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ లు కోరారు.మోడీ బీ జే పీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని కాల్చి చంపడం,మధ్య భారతంలో మానవ హననానికి పాల్పడడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 27,28 తేదీలలో నిరసనలు చేపట్టాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ పిలుపు మేరకు ఏప్రిల్ 28 నాడు ఆలేరు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి,జనార్ధన్ లు మాట్లాడుతూ, ఉగ్రవాదులు ఈ దేశంలో ఉండాలనే ఆలోచన కలిగి ఉన్న బీ జే పీ,నక్సలైట్లు ఈ దేశంలో ఉండకూడదని బావిస్తుందని, పాలకుల విధానాల మూలంగానే ఉగ్రవాదం ఉద్భవిస్తుందని, ఉగ్రవాద దాడులు ప్రతి ఎన్నికల సందర్భంగానే ఎందుకు జరుగుతున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని,ఉగ్రవాదాన్ని అణిచివేస్తున్నామని చెపుతున్న బీ జే పీ మోడీ ప్రభుత్వం,ఎన్నడూ లేని విధంగా బీ జే పీ హయాంలోనే ఎందుకు ఉగ్రవాద దాడులు పెరిగిపోతున్నాయో కూడా ప్రజలు ముఖ్యంగా ఈ దేశ యువత ఆలోచించాలని కోరారు.నక్సలైట్లు ఈ దేశంలో ఉంటే న్యాయం నలుదిక్కుల వ్యాపిస్తున్నదని,దేశ సంపదను దోచుకోవడం సాధ్యం కాదని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రజలను సన్నద్ధం చేస్తారనే భయంతోనే మోడీ ప్రభుత్వం నక్సలైట్లను,ఆదివాసీలను వేటాడి వెంటాడి పట్టుకొని మారణ హెూమానికి పాల్పడుతుందని ఆరోపించారు. బీ జే పీ మోడీ హంతక పాలనను ప్రజలు తిరుగుబాటు ద్వారా కూలగొట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడీ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, గడ్డం మంకయ్య, తమ్మడి అంజయ్య, పంజాల మురళి, కల్లెపు చంద్రయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి,మహిళా సంఘాల నుంచి గడ్డం లక్ష్మి ముత్తమ్మ, కొమ్మిడి లత, ప్రజా సంఘాల నాయకులు చింత కింది సిద్ధులు, చిట్టిమల్ల కృష్ణ, ఇక్కిరి సంపత్,కాలే అంకయ్యలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కేంద్రంలో పాదయాత్ర

**● మండుటెండలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతిపత్రం అందచేత**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28:** యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి జిల్లా సిపిఎం ఆఫీసు నుండి చేపట్టిన పాదయాత్ర–కలెక్టరేట్ ఎదుట మహాధర్నాకు మండుటెండను సైతం లెక్కచేయకుండా వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు మాట్లాడుతూ పాలకులు ఎందరో మారిన పాలన తీరు మాత్రం మారడం లేదని జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై సమగ్రమైన ప్రణాళిక లేక అనేక సమస్యలు నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్న వైఖరి జిల్లాలో కొనసాగుతుందని విమర్శించారు. జిల్లా ప్రజలను సాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్న పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న నేటికీ పూర్తి చేయలేకపోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోయారని సిపిఎం చేపట్టిన అనేక ప్రజా ఆందోళనల వల్ల మంజూరైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, గంధ మల్ల రిజర్వాయర్ పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి రావలసిన దేవాదులు నీటికి మోక్షం ఎప్పుడు వస్తుందో?? ప్రజలు ఎదురు చూస్తున్న పరిస్థితులు ఉన్నాయి అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బునాది గాని కాలువ, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో పాలకుల దగ్గర సమాధానం లేదన్నారు. 2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ నేటికీ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించే చిత్తశుద్ధి పాలకులకు లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న ఎయిమ్స్ పనులు ఇంకా పెండింగ్ లోనే ఉండి ఈ ప్రాంత ప్రజలకు పూర్తయి వైద్యం అందించలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి అధ్వాన స్థితిలో ఉండడంతో ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తేవడంలో గత నేటి పాలకుల చేతగానితనం కనిపిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో కనీసం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని అసమర్థ ప్రజా ప్రతినిధులను గెలిపించడం ప్రజలు చేసుకున్న పాపం అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి నినాదం అభాసు పాలయిందని నిరుద్యోగ భృతి కనీస మద్దతు ధర ధరలు తగ్గింపు దారిద్ర నిర్మూలన లాంటి కేంద్ర బీజేపీ మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి అన్నారు. పైగా దేశాన్ని అప్పుల మోడీ అప్పుల అప్పారావు అవతారం ఎత్తడని ఎద్దేవా చేశారు. మరోపక్క ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు మత రాజకీయాలకు ఆద్యం పోస్తున్నారని ఇచ్చిన హామీలను అమలు చేయలేని బిజెపి పాలనకు చరమగీతం పాడకుంటే దేశం అధోగతి పాలవుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాటలు కోటలు దాటుతున్న కాళ్లు తంగేళ్లు దాటడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిన గతి పట్టక మానదని హెచ్చరించారు. ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులను రాజకీయాలకు అతీతంగా కచ్చితంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చొద్దని జిల్లాలో ఆ రకంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు 24 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ వ్యవహరించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, వివిధ మండలాలసిపిఎంనాయకులు,పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకం,సులభతర పారదర్శకమైనది, నూతన భూభారతి చట్టం 2025

**● సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ అందరికీ న్యాయమైన సత్వర సేవలు ● భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28:** చారిత్రాత్మకం, సులభతర పారదర్శకంమైనది, నూతన భూభారతి చట్టం 2025, సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం అన్నారు జిల్లా కలెక్టర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు సోమవారం పెద్ద వంగర, తొర్రూరు మండలాల రైతు వేదికలలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కే.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, ఆర్డీఓ గణేష్ పిపిటి, చదివి రైతులకు, ప్రజలకు, హాజరైన వారందరికీ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం– 2025,పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన సులభతరమైన సామాన్య రైతులు, ప్రజలు బడుగు బలహీన వర్గాల భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త నూతన భూ భారతీ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.గతంలో ధరణి వలన రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక అంతవరకు వెళ్ళే స్థితిలో ఉండేవారుకాదనితద్వారా సమస్యలు అలాగే మిగిలిపోయేవి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం– 2025 ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కార మార్గాలు సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలోనే విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని, ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు.అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ, హద్దుల పంచాయితీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో ఎవరు రెవెన్యూ రికార్డులు నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అనేకం అలాగే మిగిలిపోయాయి అని గుర్తుకు చేశారు.ప్రస్తుత రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారి, సర్వేయర్లు నియమించడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని, సరిహద్దులు, భూ వివరాలు, మ్యాపు వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు.దరఖాస్తు చేసుకున్న రైతు యొక్క సమయం పరిష్కార సమయాలను నూతన చట్టంలో సెక్షన్ల వారీగా పూర్తిగా వివరించడం జరిగిందని అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వారా అందరికీ వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయన్నారు.గత ధరణి, ప్రస్తుత భూభారతి చట్టం వ్యత్యాసాలపై రైతులకు సవివరంగా ఆయన వివరించారు,ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహ మూర్తి,స్థానిక తహసిల్దార్లు మహేందర్, శ్రీనివాస్ ఎంపిడిఓలు వేణుమాధవ్, పూర్ణచందర్ రెడ్డి, ఎడిఏ విజయ్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బెల్టుల ప్రధానం

**- బెల్టులు ప్రధానం చేసిన మాస్టర్ బాలరాజ్, మాస్టర్ అహ్మద్ ఖాన్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 28:** ప్రతి విద్యార్థినీ విద్యార్థి శారీరకంగా పటిష్టంగా ఉండాలంటే చదువుతోపాటు వ్యాయామ విద్యలు అవసరమని, వ్యాయామం చేయడం ద్వారా శరీరం గట్టిగా తయారవుతుందని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ బాలరాజ్ అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని సత్యనారాయణ స్వామి గుడి ఎదురుగా గల గ్రౌండ్ లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు బెల్టుల ప్రధానంచేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ బాలరాజు, మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులు తాము నేర్చుకున్న కుంగ్ ఫు విద్యను ప్రదర్శించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు తమ చేతులతో బండలను మరియు పెంకులను పగలగొట్టి కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమం లో కుంగ్ ఫు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని తమ తమ పిల్లలు ప్రదర్శించిన విద్యను చూసి మాస్టర్స్ ను అభినందనలు తెలిపారు.

## చెవుల లింగమ్మ పార్థివదేహాన్నికీ నివాళు లర్పించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్28:** తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెవుల లింగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సి రాజేందర్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఇంచార్జీ ఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట బ్లాక్ నాయకులు,మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,మహిళ నాయకులు, ఉన్నారు.

## భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్28:** మహేశ్వరంలోని కందుకూరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ భూ భారతి –ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

